క్లుప్తంగా

నూతన నియామకం

తంబళ్లపల్లె: వైఎస్సార్‌సీపీ మైనార్టీసెల్ మండల అధ్యక్షుడిగా కోసువారిపల్లెకు చెందిన యం.బావాజీ, వైఎస్సార్‌సేవాదళ్ విభాగం అధ్యక్షుడిగా కోటకొండకు చెందిన రెడ్డికుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి తమ నియామకానికి చేసిన కృషికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీ ఘన విజయవం సాధించేందుకు కృషి చేస్తామన్నారు.

40 లీటర్ల సారా స్వాధీనం



ద్విచక్రవాహనంతో పాటు సారా స్వాధీనం చేసుకున్న సెబ్ అధికారులు

పీలేరు : ద్విచక్రవాహనంతో పాటు 40 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు పీలేరు సెబ్ ఎస్ఐ లక్ష్మీనరసయ్య తెలిపారు. మంగళవారం సెబ్ అధికారులకు అందిన సమాచారం మేరకు మండలంలోని అరవవాండ్లపల్లె దారి వద్ద దాడి చేశారు. ఈ దాడిలో దిగువమేకలవారిపల్లెకు చెందిన పి. శేఖర్ ద్విచక్రవాహనంలో సారా తరలిస్తుండగా అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సారా విక్రేత అరెస్ట్

నిమ్మనపల్లె : అక్రమంగా సారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ శివ రామకృష్ణయ్య తెలిపారు. సోమవారం రాత్రి నిమ్మనపల్లె పంచాయతీ గంగాపురంపల్లెలో సారా అక్రమ విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం మేరకు దాడిచేశామన్నారు. స్థానికంగా నివాసం ఉన్న చెంజి నారాయణ(60), సారా విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 30 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులపై కేసు నమోదుచేసి మంగళవారం రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరిచనట్లు తెలిపారు.

అంగన్‌వాడీలు విధులకు హాజరు



బి.కొత్తకోట ప్రాజెక్టు కార్యాలయంలో విధుల్లో చేరుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

బి.కొత్తకోట: 42 రోజుల పాటు సమస్యలపై ఆందోళనలు నిర్వహించిన అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు మంగళవారం బి.కొత్తకోట ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో విధుల్లో చేరారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ నిరసనలు వ్యక్తం చేసిన వీరిపై ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించడంతోపాటు వారి డిమాండ్లను పరిష్కరించేందుకు సానుకూలంగా స్పందించింది. బి.కొత్తకోట ప్రాజెక్టు పరిధిలోని మూడు మండలాల్లో 161 మంది కార్యకర్తలు, 157 మంది సహాయకులు పనిచేస్తున్నారు. వీరిలో 90 మంది సోమవారమే విధుల్లో చేరగా, మంగళవారం మిగిలిన వారంతా విధుల్లో చేరుతూ వ్యక్తిగతంగా సీడీపీఓ భాగ్యమ్మకు పత్రాలను అందజేశారు.

శివపార్వతుల కల్యాణోత్సవం



శివ పార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న దృశ్య

పెద్దతిప్పసముద్రం: స్థానిక శ్రీ ప్రసన్న పార్వతీ సమేత విరూపాక్షేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం శివ పార్వతుల కళ్యాణోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శివాలయంసేవకులు సనగరం పట్టాభిరామయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

ఎమ్మెల్యే నివాళి



కృష్ణారెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చింతల

పీలేరు : స్థానిక తిరుపతి రోడ్డు మార్గంలోని జర్నలిస్టు కాలనీలో నివాసముంటున్న ఎంఎన్ఆర్ గార్డెన్స్ అధినేత, వైఎస్సార్‌సీపీ నాయకులు మోపురం కృష్ణారెడ్డి హఠాన్మారణం చెందాడు. విషయం తెలుసుకున్న పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మంగళవారం జర్నలిస్టు కాలనీకి చేరుకుని కృష్ణారెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు. మృతుని కుమారులు మదనమోహన్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డిలను, బంధువులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మాజీ జెడ్పీటీసీ చింతల శివారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, దేవులపల్లె వెంకటరమణారెడ్డి, దేవులపల్లె చంద్రమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం



పీలేరు : ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్న జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ జి.ఉష

పీలేరు : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరం లాంటిదని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణి డాక్టర్ జి. ఉష అన్నారు. మంగళవారం మండలంలోని గూడరేవుపల్లె గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని ఆమె అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం తోపాటు మందులు అందజేస్తున్నట్లు తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను ఉన్నత ఆస్పత్రులకు రెఫర్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ వైద్యశిబిరంలో 314 మందికి వైద్యసేవలు అందించారు. 311 మందికి వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో మురళీమోహన్‌రెడ్డి, డాక్టర్ రమేష్‌రెడ్డి, డాక్టర్ హరీష్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

నిమ్మనపల్లె : ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీడీఓ శేషగిరిరావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్.రమేష్‌బాబు అన్నారు. మంగళవారం వెంగంవారిపల్లె సచివాలయం వ్ద జగనన్న ఆరోగ్యసురక్ష-2 ప్రత్యేక వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జగనన్న ఆరోగ్య సురక్ష మొదటిదశ కార్యక్రమం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడిందని, ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు మరోసారి జగనన్న ఆరోగ్యసురక్ష ప్రత్యేక వైద్యశిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. వైద్యశిబిరంలో వివిధ ఆరోగ్యసమస్యలతో బాధపడుతున్న 283 మందికి వైద్యసేవలు అందించడం జరిగిందన్నారు. 108 మందికి ల్యాబ్‌పరీక్షలను నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశామన్నారు. ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ జి.శ్రీవాణి, సింగిల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు రమణారెడ్డి, నవీన్, డాక్టర్లు సాయిప్రణీత్, రామాంజనేయులు, నాయక్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ముంగింటకే వైద్యసేవలు

తంబళ్లపల్లె: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజల ముంగిటికే మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని సర్పంచుల సంఘం అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం గోపిదిన్నెలో జగనన్న సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో డాక్టర్లు ఆశాలత, తేజశ్వి, వంశీరెడ్డి సుమారు 251 మందికి వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సోంపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష

ములకలచెరువు: మండలంలోని సోంపల్లిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. డాక్టర్ జాహ్నవిరెడ్డి మాట్లాడుతూ శిబిరంలో 98 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేసామన్నారు.



నిమ్మనపల్లె : వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది



ములకలచెరువు: వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ జాహ్నవిరెడ్డి

బీసీ కమిషన్ మెంబర్‌గా శేషాచలపతినాయుడు



ఎంపీ మిథున్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న జన్నే శేషాచలపతినాయుడు

మదనపల్లె : ఆంధ్రప్రదేశ్ బీసీ కమిషన్ మెంబర్‌గా మదనపల్లె రూరల్ నవరంవారిపల్లెకు చెందిన జన్నే శేషాచలపతినాయుడు నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, బీసీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ మంగళవారం విడుదల చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల్లో ఈ మేరకు తెలిపింది. బీసీ కమ్యూనిటీ పాల ఏకరి కులానికి చెందిన తనను బీసీ కమిషన్ మెంబర్ పదవికి ఎంపిక చేసినందుకు సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి, అటవీ,విద్యుత్, గనులు, పర్యావరణశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డిమిథున్‌రెడ్డిలకు, జన్నే శేషాచలపతినాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ ఎం.బి.కుమార్‌రాజా, మాజీ చైర్మన్ టి.మురళీధరనాయుడులు హర్షం వక్తం చేశారు.

జన్నే నియామకంపై హర్షం

బి.కొత్తకోట: బీసీ కమిషన్ సభ్యుడిగా జన్నే శేషాచలపతి నాయుడు నియామకంపై బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మనిగే భాస్కర్‌నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

గురుకుల పాఠశాలకు వాటర్ ప్లాంట్ వితరణ



విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దాత లక్కా మురళీమోహన్

గుర్రంకొండ: మండలకేంద్రంలోని ఏపీ గురుకుల బాలికల పాఠశాలకు బెంగళూరుకు చెందిన వైట్ లీఫ్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ లక్కా మురళీమోహన్ రూ.1.60 లక్షల సొంత నిధులతో వాటర్ ప్లాంట్ వితరణ చేశారు. పాఠశాలలో మంగళవారం వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మొత్తం 300 మంది విద్యార్థినులకు దుప్పట్లు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మండల ఆర్బీకే చైర్మన్ జయచంద్రారెడ్డి మాట్లాడుతూ దాతల సహకారం మరువలేనిదన్నారు. పాఠశాలకు ఉచితంగా శుద్ధజలం అందించడం, చలికాలంలో విద్యార్థినిలకు ఎంతగానో ఉపయోగ పడే దుప్పట్లు ఉచితంగా ఇవ్వడం హర్షణీయమన్నారు. దాతల సేవల్ని అందరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఖాజాబీ, ఎంపీడీఓ వెంకటేశులు, సింగిల్‌విండో చైర్మన్ నక్కాచంద్రశేఖర్, మండల ప్రత్యేక ఆహ్వానితులు కందుల గుణశేఖర్, అప్పల్ల, ఎస్ఐ దిలీప్‌కుమార్, మండల వైద్యాధికారి రవీంద్ర, ఏఓ నాగశివారెడ్డి పాల్గొన్నారు.

బిషప్, క్రైస్తవ పాస్టర్ల ఆశీస్సులు



బిషప్.డాక్టర్.ఐజాక్ వరప్రసాద్ దంపతులను సన్మానిస్తున్న నిసార్‌అహ్మద్

మదనపల్లె : వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త నిసార్‌అహ్మద్‌కు రాయలసీమ డయాసిస్ బిషప్. రైట్.రెవ.డాక్టర్.పి.ఐజాక్ వరప్రసాద్, క్రైస్తవ పాస్టర్లు ఆశీస్సులు అందజేశారు. మంగళవారం పట్టణంలోని బిషప్ కార్యాలయంకు, మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకాచలపతి, మండల కోఆప్షన్ మెంబర్ న్యాషీతో కలిసి వెళ్లిన నిసార్ అహ్మద్.. బిషప్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని దుశ్శాలువతో సత్కరించారు. తనను ఆశీర్వదించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా బిషప్.డాక్టర్.పి.ఐజాక్ వరప్రసాద్, నిసార్‌అహ్మద్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జేసీఎం చర్చి పాస్టర్.సునీల్ వరకుమార్, క్రైస్తవసంఘం పెద్దలు భక్తవత్సలం, సూరి తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా వైఎస్సార్ సీపీ అనుబంధ క్రైస్తవవిభాగం చైర్మన్ బోనాసి.జాన్‌బాబు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పాస్టర్లు నిసార్‌అహ్మద్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆయన కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో క్రైస్తవులకు సముచిత గౌరవంతో పాటుగా, పాస్టర్లకు గౌరవవేతనం అందించడంపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో పాస్టర్లు జలదప్రసాదరావు, చంద్రశేఖర్, బోయాజ్, శ్యామ్యూల్, ఇజ్రాయిల్, జీవరత్నం, విజయ్‌కుమార్, సుధాకర్, దివాకర్, పాల్ తదితరులు పాల్గొన్నారు.

సురక్షిత ప్రయాణం ఆర్టీసీ ధ్యేయం

మదనపల్లె సిటీ: సురక్షిత ప్రయాణం ఆర్టీసీ ధ్యేయమని, ఇందుకు అనుగుణంగా డ్రైవర్లు వాహనాలు నడపాలని స్థానిక ఆర్టీసీ వన్ డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక డిపో కార్యాలయంలో రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. డ్రైవర్లు కెఎంపిఎల్ ఎక్కువగా తీసుకురావాలని సూచించారు. ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందజేస్తామన్నారు. కెఎంపిఎల్ 5.43 తెచ్చిన డ్రైవర్లు, గ్యారేజీ సిబ్బంది, ఓఆర్ 72.50 వచ్చినందున కండక్టర్లను అభినందించారు. కార్యక్రమంలో సీఐ రేవతి, ఎంఎఫ్ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

24న డయల్ యువర్ డీఎం

మదనపల్లె సిటీ: ఆర్టీసీ బస్సుల లేక కలిగే ఇబ్బందులు, సమస్యలు పరిష్కరించడానికి ఈనెల 24న డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ వన్ డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి తెలిపారు.ఉదయం 11 గంటల నుంచి 12 గంటల మధ్యలో ప్రయాణికులు తమ సమస్యలు ఫోన్ ద్వారా తెలియజేయవచ్చునన్నారు. 9959225676 ఫోన్ చేయాలని కోరారు. అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తంబళ్లపల్లెలో తగ్గిన ఓటర్ల నమోదు పెరుగుదల

బి.కొత్తకోట: తంబళ్లపల్లె నియోజకవర్గ పరిధిలో ఓటర్ల నమోదు పెరుగుదల్లో భారీగా తగ్గుదల కనిపిస్తోంది. గడచిన ఐదేళ్లలో పెరిగిన ఓటర్లకు, తాజాగా పెరిగిన ఓటర్ల సంఖ్యకు పొతనే లేకుండా ఉంది. గత 15 ఏళ్ల ఓటర్ల సంఖ్యను పరిశీలిస్తే ఈ పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ ఓటర్ల సంఖ్య 1,99,084 మంది. 2019 ఎన్నికల జాబితా మేరకు ఓటర్ల సంఖ్య 2,09,834 మంది. అంటే 2014 నుంచి 2019 మధ్యలో ఓటర్ల సంఖ్య గణనీయంగా 10,750కు పెరిగింది. 2024 తాజా ఓటర్ల జాబితా మేరకు ఓటర్ల సంఖ్య 2,14,560 మంది. గత ఐదేళ్ల 2019 నుంచి 2024 మధ్యలో పెరిగిన ఓటర్ల సంఖ్య కేవలం 4,725 మంది మాత్రమే. ఈ ఓటర్ల జాబితాపై చూస్తే ఓటర్ల సంఖ్యలో పెరుగుదల భారీగా తగ్గిపోయింది. ప్రస్తుతం పెరిగిన ఓటర్ల సంఖ్య మండలాల్లో స్వల్పంగానే పెరిగింది. తాజా జాబితా మేరకు పురుషులు 1,05,984 మంది ఉండగా మహిళలు 1,08,566 మంది, ట్రాన్స్‌జెండర్లు 10 మంది ఉన్నారు.

లారీ అసోసియేషన్ వసూళ్లపై ఆగ్రహం

- అక్రమ వసూళ్లు ఇచ్చేది లేదని, తెగేసి చెప్పిన వ్యాపారులు
- మార్కెట్‌యార్డులో ఇతరులు వసూళ్లకు పాల్పడితే చర్యలు



మండీ, లారీ యజమానులతో చర్చలు జరుపుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టిశ్రీనివాసులు రెడ్డి, సెక్రటరీ అభిలాష్

మదనపల్లె : టమాటా మార్కెట్‌లో లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్పస్‌ఫండ్ వసూళ్లపై మండీ యజమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మార్కెట్‌లో బయట నుంచి వచ్చే లారీల వద్ద రుసుం వసూలు చేయకుండా అడ్డుకున్నారు. దీంతో లారీ అసోసియేషన్, మండీ యజమానుల మధ్య వివాదం తలెత్తింది. మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టిశ్రీనివాసులురెడ్డి, సెక్రటరీ అభిలాష్‌లు ఇరువర్గాలతో సమావేశం ఏర్పాటు చేసి, సాధకబాధలపై చర్చించారు. మార్కెట్ కమిటీ నిబంధనల ప్రకారం మార్కెట్‌యార్డులో మార్కెటింగ్‌శాఖ అధికారులు సెస్సు, ఇతరాలు తప్ప ఇతర వ్యక్తులెవరూ ఎలాంటి వసూళ్లకు పాల్పడరాదని ఘాటుగా హెచ్చరించారు. మదనపల్లె టమాటా మార్కెట్‌కు సీజన్‌లో ప్రతిరోజు 1,000 నుంచి 1,500 టన్నుల వరకు రైతులు టమాటాను తీసుకువచ్చేవారు. వాటిని ఇక్కడ నుంచి బయటప్రాంతాలకు తరలించేందుకు మండీ యజమానులు తమకు అనుకూలంగా ఉన్న లారీలను తెప్పించుకుని లోడ్‌వేసి పంపేవారు. ఈ క్రమంలో మదనపల్లె లారీ అసోసియేషన్ సభ్యులు... తమ అసోసియేషన్‌లో సభ్యత్వం కలిగిన లారీలకు మాత్రమే ఇక్కడి నుంచి టమాటాలు లోడ్ చేసుకుని వెళ్లాలని, ఇతర ప్రాంతాలకు, రాష్ట్రాలకు చెందిన లారీలకు లోడ్ వేయాల్సి వస్తే అసోసియేషన్‌కు రూ.500 వరకు కార్పస్ ఫండ్ చెల్లించాల్సి ఉంటుందని నిర్ణయం తీసుకున్నారు. మార్కెట్లో ఇతర ప్రాంత లారీల నుంచి వసూళ్లు చేస్తూ, వాటిని అసోసియేషన్ సభ్యులు, డ్రైవర్లు, క్లీనర్ల సంక్షేమానికి వినియోగించేవారు. అయితే ఈ విషయమై గతంలో పలుమార్లు అసోసియేషన్ సభ్యులకు, మండీ యజమానులకు వాదోపవాదాలు జరిగాయి. పెద్దమనుష్యుల మధ్యవర్తిత్వంతో సద్దుమణిగాయి. అయితే...మంగళవారం మరోసారి వివాదం తలెత్తడంతో ఇరు వర్గాలను పిలిచి చర్చించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్, లారీ అసోసియేషన్ జింకావెంకటాచలపతి మండీ, లారీ యజమానులతో చర్చలు జరిపారు. ఇకపై కార్పస్‌ఫండ్ మార్కెట్‌యార్డు బయట ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే లారీల నుంచి వసూలుచేసుకోవాలని, స్థానిక మండీ యజమానుల లారీల నుంచి వసూలుచేయవద్దని స్పష్టం చేశారు.

వైభవంగా పశువుల పండుగ



గుంతయంబాడిలో పశువులను ఊరేగిస్తున్న దృశ్యం

రామసముద్రం: మండలంలోని కుదురుచీమనపల్లె, గుంతయంబాడి , సింగంవారిపల్లె , గుండ్లపల్లి తదితర గ్రామాల్లో మంగళవారం వైభవంగా పశువుల పండుగ నిర్వహించారు. గ్రామాల్లో వేకువజామునే ఆడపడుచులు ఇంటిముందర గొబ్బెమ్మలు పెట్టి, రంగురంగుల ముగ్గులు వేశారు. పాలు పొంగించి తీపిపొంగళ్లు చేసి అందరికి పంచిపెట్టారు. సాయంత్రం పశువుల కొమ్ములను కాగితాలు , పూలతో అలంకరించి పశువులకు బురికిలు వేసి బళ్లారిడ్రమ్ముల వాయిద్యాలతో గ్రామపురవీధుల్లో ఊరేగించారు. సాయంత్రం కాటమరాజుగుడికి తీసుకెళ్లి అక్కడ చిట్లకుప్ప అంటించి, పశువులకు దిష్టితీసి ,గ్రామాలు చల్లగా ఉండాలంటు పూజలు చేశారు. గ్రామాలలో బంధుమిత్రులతో కళకళాడాయి.

ఆలయ నిర్మాణానికి సర్పంచ్ దాతృత్వం



నగదు అందజేస్తున్న బుచ్చిగారి మౌనిక

పెద్దతిప్పసముద్రం: మండలంలోని బూర్లపల్లిలో శిథిలావస్థకు చేరుకున్న పురాతన కాలం నాటి రామాలయాన్ని ఇటీవల గ్రామస్తులు కూల్చి వేసి కొత్తగా ఆలయ నిర్మాణం చేపట్టేందుకు పూనుకున్నారు. ఈ నేపథ్యంలో వైఎస్సార్‌సీపీకి చెందిన గ్రామ సర్పంచ్ బుచ్చిగారి సుబ్బిరెడ్డి ఆలయ నిర్మాణం కోసం తన వంతుగా రూ.1.50,116ల నగదును విరాళంగా ప్రకటించారు. సదరు నగదును మంగళవారం సర్పంచ్ కుమార్తె బుచ్చిగారి మౌనిక చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేసినట్లు పేర్కొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం



మాట్లాడుతున్న డీఎస్పీ ఎస్.మహబూబ్‌బాషా

పీలేరు రూరల్ : ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉక్కుపాదం మోపుతామని రాయచోటి డీఎస్పీ ఎస్. మహబూబ్‌బాషా అన్నారు. మంగళవారం స్థానిక సీఐ కార్యాలయాన్ని ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి పెండింగ్ కేసులపై ఆరా తీశారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి గ్రామాల్లో ప్రజలకు శాంతి భద్రతలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రజలకు ఏ కష్టమొచ్చినా పోలీసులు ముందుండి సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం మదనపల్లె మార్గంలో ఈ నెల 27న నిర్వహించనున్న టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు బహిరంగ సభ స్థలా ప్రాంగణం, హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఐ మోహన్‌రెడ్డి, ఎస్ఐలు నరసింహుడు, రమణ పాల్గొన్నారు.

ఎస్ఐ తిప్పేస్వామికి వీడ్కోలు

కలకడ : విధి నిర్వహణలో ఎస్ఐ తిప్పేస్వామి సేవలు మరువలేనివని డీఎస్పీ మహబూబ్‌బాషా అన్నారు. కలకడ పోలీస్ స్టేషన్ నుంచి నిమ్మనపల్లికి ఎస్ఐ తిప్పేస్వామి బదిలీ అయ్యారు. మంగళవారం రాత్రి ఆయనకు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. సీఐ నాగేంద్ర, ఎస్ఐలు రామకృష్ణారెడ్డి, రహంతుల్లా, మండల కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, సర్పంచ్ విశ్వనాథ, షావత్‌అల్లీఖాన్, కుమార్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.

రేపు రాజంపేటకు ఈశ్వరీదేవి మఠాధిపతి

రాజంపేట టౌన్ : ఈశ్వరీదేవి మఠాధిపతి శ్రీ వీరశివకుమారస్వామి గురువారం రాజంపేట పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి రానున్నట్లు విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రాచగుండ్ల లక్ష్మీప్రసన్నాచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం నాదనీరాజనము, శ్రీ మహాగణపతిపూజ, కలశస్థాపన, అభిషేకం, సామూహిక కుంకుమార్చనలు, సాయంత్రం వీరబ్రహ్మేంద్ర స్వామితోపాటు ఈశ్వరీమాత ఉత్సవమూర్తుల గ్రామోత్సవం ఉంటుందని ఆయన తెలిపారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి





వాల్మీకిపురం: సుభాష్ చంద్రబోస్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు, పీలేరు : సుభాష్ చంద్రబోస్ జయంతి

వాల్మీకిపురం: స్వాతంత్య్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని మండలంలోని చింతపర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం రెడ్డెప్ప రెడ్డి, జేవీవీ అధ్యక్షుడు ప్రభుచరణ్ నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జైహింద్ నినాదంతో గడగడలాడించిన సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ అన్నారు. బ్రిటిష్ వారి కట్టుబాట్లను తెంచుకొని అజాద్ హిందు ఫౌజ్ సంస్థను స్థాపించి స్వాతంత్య్ర పోరాటం ప్రారంభించారన్నారు. 1921 ఇండియాకు వచ్చి భారత జాతీయ కాంగ్రెస్‌తో చురుకైన పాత్ర పోషించారని, బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా మద్దతు కూడగట్టేందుకు పలు దేశాల్లో పర్యటించారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదరం, రమేష్ బాబు, యుగంధర్, సువర్ణాదేవి, రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశానికి, యువతకు ఆదర్శం సుభాష్ చంద్రబోష్

పీలేరు రూరల్ : దేశానికి, యువతకు నేతాజీ సుభాష్ చంద్రబోష్ ఆదర్శమని జంగంపల్లె హెచ్ఎం టి. గంగాధరం అన్నారు. మంగళవారం జంగంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127 జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూల మాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ సుభాష్‌చంద్రబోష్ గొప్ప స్వాతంత్ర సమరయోధుడని పేర్కొన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్ పేరుతో గొప్ప సైన్యాన్ని సమీకరించి ఆంగ్లేయులను ఎదిరించాడని కొనియాడారు. నాకు రక్తాన్ని ఇవ్వండి మీకు స్వాతంత్య్రాన్ని ఇస్తాను అని ప్రకటించి భారత యువతలో దేశభక్తిని రగిలించిన మహనీయుడని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు రేణుక, షరీఫ్, వెంకటరమణ, రమణయ్య, రామ్మూర్తి, ఆనందరాజు, అశోక్, ఫారుఖ్, విద్యార్థులు పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తి

కలకడ : యువతతకు సుభాష్‌చంద్రబోస్ స్ఫూర్తి అని ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ మల్లంగ్‌షావల్లి , కలకడ క్లస్టర్ ప్రధానోపాధ్యాయురాలు సరస్వతిరెడ్డి అన్నారు. మంగళవారం నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశస్వాతంత్య్ర పోరాటంలో బ్రిటీష్ పాలకులను గడగడలాడించిన గొప్ప ధైర్యవంతుడు, యువతకు ఆదర్శవంతుడు నేతాజీ అని కొనియాడారు.